
# సార సాగరం

-శ్రీవిరించి



ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు భార్య ఇచ్చిన టీ కప్పు పెదవులకు అంటించుకుంటూ అన్నాడు పద్మనాభం, "రేపు ఉదయం పదిన్నరకు ముహూర్తం పెట్టాను."

అతనికి కథ మధ్య నుంచి మొదలుపెట్టటం అలవాటేనన్న విషయం బాగా తెలుసును గనుక ఏ మాత్రం విచిత్రపడకుండానే అడిగింది పంకజాక్షి. "దేనికిట?" అని దాదాపు నవ్వులాటగా గొంతుపెట్టి.

"వ్యాపారం నుంచి రిటైర్ అయిపోవటానికి!" అన్నాడు పద్మనాభం అదే తాపీగా, అదే మందస్వరంతో.

"రిటైర్ అయిపోతారా? ఏం, మూడో కొడుకు కూడా విదేశాలకే వెళ్లిపోవాలని నిశ్చయించుకోవడంతో మీకూ వైరాగ్యం వచ్చేసిందా?" అనడిగింది పంకజాక్షి.

అతను ఇలాంటి నిర్ణయం తీసుకుంటే తానేమీ చేయగలిగింది లేదనీ, కారణాలు తెలుసుకోవడం మటుకే తన చేతిలో ఉన్న పని అనీ ఆమెకు చక్కగా తెలుసు.

"ఇప్పుడు కొత్తగా వైరాగ్యం రాలేదు నాకు. నేను మొదటి నుంచీ బైరాగినే కదూ!" అని టీతాగడం పూర్తి చేసి నిదానంగా చెప్పాడు ఆమెకు. "ఈ వ్యాపారం నీ పేరు మీదుగానే ప్రారంభం చేశాను. ఇది జగత్తంతా పాకటానికి నువ్వే కారణం. కావాలంటే నీవు నీ డైరెక్టర్ గిరీ కొనసాగించుకున్నా నాకే అభ్యంతరం లేదు. ముందుగా నీకు చెప్పి నీ అనుమతి తీసుకోవడం కూడా అవసరం గనుక చెబుతున్నాను. అంతే!"

డెబ్భయి అయిదేళ్ల పద్మనాభం ఇప్పటికీ శారీరకంగా, మానసికంగా బలంగానే ఉన్నాడు. నిజానికి వ్యాపారం నుంచి వైదొలగాల్సిన అవసరం ఏమీ లేదు. అయినా అలా నిశ్చయించుకున్నందుకు పంకజాక్షి ఏమీ ఆక్షేపణ చెప్పలేదు.

ఎక్కడో నైజాంలో పల్లెటూళ్లో పుట్టిన మనిషి. తెలుగుతప్ప ఇప్పటికీ ఏ భాషా తిన్నగారాదు. బొంబాయిలో ఉంటున్నా కొద్దిగా హిందీ ముక్కలు, నాలుగైదు ఇంగ్లీషు మాటలు వచ్చాయి గాని మరేమంత విజ్ఞానం పోగుచేసుకోలేదు. అయిదో సంవత్సరం వచ్చినప్పటినుండి తండ్రి దగ్గర నేర్చుకున్న 'వడ్రంగం' వృత్తి తప్ప ఇంకో ఆలోచన అతనికి లేదు. పదేళ్లు తండ్రి దగ్గరే చేదోడువాదోడుగా ఉండి ఓ శుభముహూర్తంలో ఎవరికీ చెప్పాపెట్టకుండా ఓ వందరూపాయల కాగితం మటుకు జేబులో కుక్కుకుని పారిపోయి వచ్చేశాడు బొంబాయి. పదిహేనేళ్ల వయస్సు వచ్చేటప్పటికి అర్థమైపోయింది పద్మనాభానికి, ఎంత రెక్కలు ముక్కలు చేసుకున్నా రెండు పూటలా ముద్దగొంతు దిగాలంటే ఈ రాజ్యంలో అసాధ్యం అయిన విషయం అని. 'నీ బాన్చను, నీ కాల్‌మొక్కుతా' అంటూ బతుకు ఈడవ వలసిందే తప్ప, ఇంకో మార్గం లేదు. తండ్రిని చూచి, ఆయన తన తండ్రిని గురించి చెప్పిన కబుర్లు వినీ ఈ మాత్రం నిర్ణయానికి రావడం చాలా గొప్ప విషయం అనిపిస్తుంది ఇప్పుడు ఆలోచిస్తే.

ఊరి పెద్ద కామందుకు, తండ్రికీ వచ్చిన వివాదంలో తండ్రి మరీ దిగజారిపోయినట్లుగా కనిపించడం పద్మనాభానికి నచ్చలేదు. మన కష్టానికి డబ్బు అడుగుతున్నాం. "ఆయన్నేమీ బిచ్చం అడగడం లేదు కదా" అంటే తండ్రి తనను మెచ్చుకోకపోగా నోటికి వచ్చినట్లల్లా తిట్టాడు. పద్మనాభానికి 'ఛీ! పాడుబతుకు. ఈ బతుకు ఈడవకపోతేనే?' అనిపించింది. అందుకేనే అలా ఇంట్లోంచి పారిపోయాడు.

పోయినవాడు మరో పదేళ్లదాకా ఇంటి ధ్యాస పెట్టుకోలేదు. సరాసరి హైదరాబాద్, అక్కడ నుంచి బొంబాయి వెళ్లిపోయాడు. భాష రాకపోవడం సరీగా చెప్పలేక పోవడం పెద్ద ఇబ్బందే అయిందిగాని, ఎక్కువ రోజులు బాధ పడనక్కరలేకుండా ఓ పెద్దమనిషి దొరికాడు. వడ్రంగం పని ఇప్పించాడు కార్ఖానాలో. తను ఎక్కడున్నదీ తెలియపరచకుండా ప్రతి రెండు- మూడు నెలలకు ఓ వంద రూపాయలు తండ్రికి పంపేవాడు. వేరే ఉత్తరం, పత్తరం రాయాలని అనిపించలేదు.

దశ తిరిగింది పద్మనాభానికి.

"నీకు చేతిలో గొప్ప విద్య ఉంది. నువ్వు చేసిన డిజైన్లు పెద్దపెద్ద కంపెనీలు కూడా తయారుచేయలేకపోతున్నాయి" అని దుకాణదారు దయగా చూడడమే గాక బాగా డబ్బు ఇవ్వడం కూడా సాగించాడు. కర్మాగారం, దుకాణం రెండు ఆయనవే.

ఇంటిమీద ధ్యాస మళ్లేటప్పటికి అతని దగ్గర చాలా డబ్బే పోగయింది. అమ్మా, నాన్నా ఎలా ఉన్నారో చూద్దాం నిజానికి వాళ్లకు నేను పంపిస్తున్న డబ్బు హాయిగా తిని కూర్చోవటానికి సరిపోతుంది. నన్ను చూచి వాళ్లు సంతోష పడితే అంతకన్నా కావలసింది ఏముంది? అనుకున్నాడు.

ఇంటి దగ్గర పరిస్థితి అనుకున్నట్లుగానే సజావుగా ఉంది. అమ్మ సంతోషం ఇంత అంతా అని చెప్పటానికి లేదు. నాన్న సరేసరి! ఇప్పుడు పని చేయడంలేదు.

"నీ కోసం ఎక్కడ వెదకాలో మాకైతే తెలియలేదు. నీ దగ్గర్నుంచి డబ్బు వస్తోంది గనుక ఎక్కడో హాయిగా ఉన్నావనీ, అంతేచాలనీ ధైర్యం చెప్పుకున్నాం. ఇన్నాళ్లకైనా మేం గుర్తుకు వచ్చాం. అంతే చాలు..." అని ఇద్దరూ కడివెడు ఏడుపు బయటకు కక్కారు. ఆనందం పట్టలేక పోతే గూడా పైకి పెల్లుబికి వచ్చేది ఏడుపేగా!

"నువ్వు ఎప్పటికైనా వస్తావని మీ అమ్మ చెబుతూనే ఉంది. నాకే నమ్మకం లేదు" అన్నాడు నాన్న.

ఎందుకు నమ్మకం లేదు అని అడగలేదు పద్మనాభం. నిజానికి తానూ అనుకోలేదుగా ఇంటికి వెళ్లాలని!

"బొంబాయిలో ఎక్కడ ఉంటున్నావు? ఏం చేస్తున్నావు?" అని ఊళ్లో తెలిసినవాళ్లు అడిగినప్పుడు ఏదో పొడిపొడిగా సమాధానాలు చెప్పి ఊరుకున్నాడు.

"ఇక్కడే ఉండిపో" అని మారాం చేసింది తల్లి.

"ఉండను గాక ఉండను" అన్నాడు పద్మనాభం. "అక్కడ నా కోసం దుకాణదారు ఎదురు చూస్తూ ఉంటాడు. ఓ వారం, పదిరోజుల్లో వచ్చేస్తానని చెప్పాను. అయినా ఇక్కడ నుండి నేనేం చేయాలి? ఈ బతుకు నేను చిన్నప్పుడు చూచింది చాలు. నా రోజులన్నీ బొంబాయి లోనే గడిపేస్తాను. అక్కడ సముద్రం ఉంది. ఎంతపెద్ద సముద్రమో చెప్పడం నాకు చేతకాదు.

## పోతన

*(క్రీ.శ. 15వ శతాబ్ది)*

**తె**లుగు నేలకు, దేవభాషావిష్ణుపద౦నుండి మహాభాగవతపారిజాతాన్ని తీసుకొని వచ్చిన భక్తకవి పోతన. మనుజేశ్వరుల మన్ననలను తిరస్కరించి మాతను నమ్ముకొని, కృషికవృత్తిలో జీవించిన నిస్సంగుడు. ఆయన తెలుగు కవితామతల్లి నోములపంట.



స్వయంకృషి వల్ల, పరమేశ్వరుని కృపాబలం వల్ల సమధిక విద్యాపారీణుడైన సహజపండితుడు పోతన. ఆశ్వాసాంతగద్యాలలో 'శ్రీ పరమేశ్వర కరుణాకలిత కవితావిచిత్ర సహజపాండిత్య' అని ఆయనే చెప్పుకొన్నాడు.

భాగవతరచనకు పూర్వం 'భోగినీ దండకము' 'వీరభద్ర విజయం'రచించాడు. ఆయన 'జగద్ధితము' కోసం భాగవతాన్ని తెనిగింపదలిచాడు. అందుకు శ్రీ రామచంద్రుని ఆజ్ఞ ఆయనకు లభించింది. తాను 'పలికెడిది భాగవతము, పలికించెడు వాడు రామభద్రుడు'. తానొక సాధనం మాత్రమే. అంతటి ఆ మహాభక్తకవి భక్త్యావేశంలో జాలువారిన భాగవతవాహిని, తెలుగు భాషనూ, తెలుగుదేశాన్నీ పునీతం చేసింది, చేస్తున్నది.

తెలుగు శబ్దమాధురికి రసాలయం ఆంధ్ర మహాభాగవతం. తెలుగువారికి నిత్యపఠనీయకావ్యం. మందారమకరంద మాధుర్యాలొలికించే ఆంధ్ర మహాభాగవతాన్ని రచించిన బమ్మెర పోతన అచ్చమైన తెలుగుకవి, స్వచ్ఛమైన సహజకవి.

ఆకాశమంత సముద్రం" అన్నాడు.

కట్టు తెగిపోయింది. మళ్లీ దానికి ముడులు వేసుకుని ఇబ్బందులు పడడం ఎందుకు?

"నాతోపాటు మీరుగూడా వచ్చేయండి" అన్నాడు తల్లీ, తండ్రీ రారని అతనికి గట్టిగా తెలిసినా.

"ఒక్కడే కొడుకువి. కళ్ళ ముందు మెదులుతూ ఉంటే బాగు'

"అలాంటి ఆశలేం పెట్టుకోకండి!

తల్లీ, తండ్రీ రామన్నారు. వాళ్లకు హాయిగా ఉంటడానికి ఇంకా ఎన్నో ఏర్పాట్లు చేశాడు పద్మనాభం.

"పోనీ ఎవర్నయినా ఈ ఊరి పిల్లను పెళ్లి చేసుకు తీసుకువెళ్లు!" అంది తల్లి.

'పెళ్లా? నేను ఇంతవరకు ఆలోచించనే లేదు' అనుకున్నాడు మనసులో.పైకి మాత్రం "అయితే మంచిపిల్లను చూచి నువ్వే ఆ కాస్త పనీ కానిచ్చెయ్యి" అన్నాడు తల్లితో.

ఊళ్లో వాళ్లు చాలామంది అతడిని అల్లుడిని చేసుకుందామని చూచారు. అందరికీ అతని డబ్బుమీదే ఆశ అనిపించింది మాటలు వింటుంటే.

"ఎవరైనా మరీ బీదపిల్ల. కాస్త చదువుకున్న మనిషి, లెక్కా డొక్కా తెలిసిన మనిషి అయితే మంచిది. నాకు ఎట్లాగూ చదువులేదు. చేతిలో ఏదో విద్య ఉన్నది గనుక బతికిపోతున్నాను. చదువుకున్న మనిషితే మీ మనవళ్లూ నాకంటే గొప్పవాళ్లుగా తయారవుతారు" అన్నాడు తల్లితో.

"చదువుకున్న పిల్ల నిన్ను చేసుకోవటానికి ఎందుకు ఒప్పుకుంటుంది?' అన్నాడు తండ్రి.

"ఒప్పుకుంటేనే!"

"పంకజం మంచిదికదూ!" అంది తల్లి భర్తతో.

"మంచిదే. కాని తల్లీ తండ్రీ లేరుగా. హైదరాబాద్‌లో హాస్టల్లో చదువుకుంటుంది. పిలిపించమని చెప్పనా వాళ్ల చిన్నాయనకు?" అన్నాడు.

పంకజం హైదరాబాద్‌లో బి.ఏ చదువుకుంటూంది.

వాళ్ల చిన్నాయన వచ్చాడు. "రేపే వస్తుంది అమ్మాయి. బి.ఏ. ఫస్ట్‌క్లాస్‌లో పాసయింది. ఇంకా పైకి చదవాలని ఉంది దానికి.స్కాలర్‌షిప్ ఉందిగా." అన్నాడు.

"అసలు వీడిని చేసుకుంటుందో లేదో కనుక్కోవయ్యా ముందు."

రెండురోజుల్లో అంతా సెటిలైపోయింది.

పంకజం-పంకజాక్షి పద్మనాభాన్ని చూచి కళ్లు ఎగరేసింది. 'చదువుకోకపోతేనేం. చేతిలో విద్య ఉందంటున్నాడు. నేను మాత్రం అంతకు తగ్గ బొంతను ఎవర్నో హాస్టల్ అనాథను కట్టుకుని ఊరేగవలసిందేగా. అంతకన్నా ఇతన్ని చేసుకుని బొంబాయి వెళ్లి కాపురం చేస్తాను' అనుకుంది పంకజాక్షి.

మొదటి రాత్రే అడిగాడు పద్మనాభం-"నన్ను చేసుకోవటానికి ఎందుకు ఇష్టపడ్డావు? సంతకంచేయడం కూడా రాని మొద్దును!"

"సంతకం చేయడం ఎవరయినా నేర్చుకోవచ్చును" అంది పంకజాక్షి. ఇంకా గుచ్చి గుచ్చి అడిగితే "నాకు బొంబాయిలో కాపురం చేయాలని ఉంది. అందుకనే ఒప్పుకున్నాను" అంది.

పద్మనాభానికి ముందు నిరాశ అయింది. నేనంటే ఇష్టమై కాదా? తరువాత తనకు తానే సమాధానం చెప్పుకున్నాడు. నేనంటే ఇష్టం అనడానికి నన్ను ఎరుగదుగా అసలు!

చదువుకున్న పిల్ల పెళ్లాంగా దొరకడం ఎంత అదృష్టం! ఆమె ఏ కారణంతో ఒప్పుకుంటే నాకేం? నన్ను మనిషిగాచూస్తే చాలుగదా!

నిరాడంబరంగా ఉండడం ఇష్టం పంకజాక్షికి అని అతనికి అతిత్వరలోనే తెలిసిపోయింది.

నా అంత అదృష్టవంతుడిని నేనే అనుకున్నాడు బొంబాయి వెళ్లిపోయాక.

పెళ్లయిన పదేళ్లలోనే ముగ్గురు పిల్లలు పుట్టారు. ఆడపిల్ల కావాలనుకుంది పంకజం. అవకాశం లేకపోయింది.

ఈ పురుళ్లూ, పుణ్యాల మధ్యనే పంకజాక్షి బొంబాయిలో ఊరికే ఉండకుండా పై చదువులను కూడా చేసింది. ఎం.బి.ఏ. అంది పద్మనాభంతో. బి.ఏ. కంటే ఎం.బి.ఏ. ఇంకా గొప్పదని చెప్పింది అతనికి.

పంకజాక్షి "మనమే ఓ దుకాణం తెరుద్దాం" అంది.

"పని చేయడం తప్ప నాకు ఇంకేం చేతకాదు" అన్నాడు పద్మనాభం.

"పని చేయడం చేతనైతే చేయించడం కూడా చేతనవుతుంది. వ్యాపారం లెక్కా, డొక్కా చూచుకోవడానికీ, యాజమాన్యం నెరపటానికీ



## వేమన

*(క్రీ.శ. 17వ శతాబ్ది)*

'వేదసారమెల్ల' గ్రహించి దాన్ని రసగుళికలుగా, చక్కని తేటతెనుగులో జనసామాన్యానికి అందజేసిన అచ్చమైన తెలుగు కవి, యోగసిద్ధుడు వేమన. ఆయన 17వ శతాబ్ది ఉత్తరార్ధంలో ఉన్నవాడు. కదిరి చెంతగల కటారుపల్లెలో వేమన సమాధి ఒకటి ఈనాటికీ పూజలందుతున్నది.

వేమన యోగి వ్యక్తిత్వాన్ని సాక్షాత్కరింపజేసేవి అతని పద్యాలు. తన కాలం నాటి మతసాంఘిక విషమ పరిస్థితుల వల్ల సంక్షుభిత మనస్కుడై, క్రమంగా విరక్తచిత్తుడై సాంసారిక బాధలనుండి వైదొలగి, అంతశ్శోధనంతో ఆత్మసాక్షాత్కారం పొందగలిగాడు. అతని బోధనలు అప్రయత్నంగా వెలువడి, ఆటవెలదులై తేటగీతికలై, కందములై ఆంధ్రసరస్వతికి ఆణిముత్యాల హారాలయ్యాయి. సి.పి. బ్రౌను వేమన పద్యాలను సేకరించి తెలుగు సాహిత్యానికి నూతనసామగ్రి సమకూర్చాడు. వేనవేల వేమన పద్యాలు మొదట ప్రజలలో ముఖతః మాత్రమే వ్యాపించాయి. తరువాత వేమన పద్యాలను పండితులు, పరిశోధకులు సేకరించి తెలుగు సాహిత్యానికి అపూర్వ సంపదను సమకూర్చారు.

జాతిమత సాంఘికాది వివక్షలకు వేమన వ్యతిరేకి. అసత్యాన్ని, మోసాన్ని ఆయన తీవ్రంగా నిరసించాడు. తాను చెప్పినది జనం మనసులకు హత్తుకొనేటట్లుగా లోకోక్తులతో చిన్నచిన్న పదాలలో అతడు బోధించాడు.

ఆంధ్రప్రదేశంలో మారుమూల గ్రామాలలో కూడా వేమన పద్యం ఒక్కటైనా రానివారు లేరు!

నేనున్నాను" అని సాహసంగా బదులు చెప్పింది.

పద్మనాభం ఆమె చెప్పిన ఏ మాటా కాదనలేదు. "నీ ఇష్టం. మనం బాగుపడడానికి ఏం చేయదలుచుకున్నావో అదంతా చెయ్యి. అంటే ఇప్పుడు బాగులేమని కాదు ఇంకా బాగుండటానికి. సముద్రమంత విశాలంగా ఎదగటానికి!" అన్నాడు పద్మనాభం.

అతనికీ, సముద్రానికీ ఎంతో అనుబంధం ఉందని పంకజాక్షి ఎప్పుడో కనిపెట్టేసింది.

సంవత్సరాలు గడుస్తున్న కొద్దీ వ్యాపారం పెరుగుతోంది.

పద్మనాభానికి ఇవన్నీ వివరంగా తెలియకపోయినా కొన్ని విషయాలు తప్పనిసరిగా తెలిసి రావలసిన అవకాశాలు ఏర్పడ్డాయి.

పల్లెటూళ్లో తల్లీ, తండ్రీ ఇంకాస్త సుఖంగా ఉన్నారు. పిల్లలు పెద్దపెద్ద బళ్లలో చదువుకుంటున్నారు. పెద్ద ఇల్లు కట్టుకున్నాడు పద్మనాభం.

ఆ కంపెనీకి అతనే ఛైయిర్‌మన్. పంకజాక్షి ఏమో మేనేజింగ్ డైరెక్టర్. వాళ్ల కార్ఖానాల్లో తయారయే ఫర్నిచర్ విదేశాలకు ఎక్కువగా ఎగుమతి అవుతుంది. అందరికీ పనులు పురమాయించడమే ఇప్పుడు వాళ్ల ఇద్దరికీ పని.

మరో ఇరవై అయిదేళ్లు గడిచేటప్పటికి పద్మనాభం చాలా మారిపోయాడు. ఇప్పుడు తనకేమీ తెలియదు అనుకోడు. తెలిసినవాళ్లు చాలామందిని అతను పోషిస్తున్నాడు.

తల్లీ, తండ్రీ కాలగర్భంలో కలిసిపోయాడు. పెద్దకొడుకు సివిల్ ఇంజనీరింగ్ చేశాడు. అమెరికా వెళ్లిపోయాడు. అక్కడి అమ్మాయినే పెళ్లి చేసుకుంటానన్నాడు. అలానే చేశాడు.

రెండోవాడు డాక్టరీ చేశాడు. గుండెలు మార్పు చేస్తాడు వాడు, మనిషికి ఏమాత్రం ప్రమాదం లేకుండా. కెనడాలో స్థిరపడిపయాడు.

మూడోవాడు ఇక్కడే కంప్యూటర్ ఇంజనీరింగ్ పూర్తిచేశాడు. బొంబాయిలోనే పని చేస్తున్నాడు. అయినా వాడి కళ్లన్నీ విదేశాలమీదే!

"నువ్వయినా నా దగ్గర ఉండిపోవా?" అన్నాడు పద్మనాభం, వాడు అమెరికా సీగేట్ ఫ్యాక్టరీకి వెడతానన్నప్పుడు.

"ఇండియాలో ఏముంది?" అన్నాడువాడు.

పంకజాక్షి ఏమీ మాట్లాడలేదు.

"మనం పల్లెటూరికి వెళ్లి ఉండగలమా ఇప్పుడు? అప్పుడే, అనటే చిన్నతనం లోనే మీరు ఒప్పుకోలేదు గదా మీ అమ్మా, నాన్నా ఎంత బతిమిలాడినా! వాళ్లు మీ పిల్లలు కాదూ?" అంది పంకజాక్షి అతి మురిపంగా.

పద్మనాభం మరింకేమీ మాట్లాడలేకపోయాడు.

"ఇంకో నలుగురయిదుగురిని కని ఉండాల్సింది నీవు. ప్రపంచంలో ఉన్న అన్ని దేశాలకూ ఎగుమతి చేసేవాళ్లం కదూ!" అన్నాడు ఆమెను కవ్వించటానికి చాలాసేపు అయిన తర్వాత.

"అప్పుడు మీరేగాఫుల్‌స్టాప్ పెట్టేందీ!" అంది వెంటనే పంకజాక్షి.

"నేను నా దేశం కోసం పనిచేశాను" అనుకున్నాడు పద్మనాభం.

'నా దేశానికి బోలెడు ఫారెన్‌ఎక్స్ఛేంజ్ సంపాదించి పెట్టాను' అనుకుంది పంకజాక్షి.

"మన పిల్లలు ప్రపంచం కోసం పని చేస్తున్నారు. నాకెంతో గర్వంగా ఉంది" అన్నాడు పద్మనాభం.

"నాకు దేశాభిమానం లేదనుకోకండి. అభిమానం అంటే కౌగలించుకు కూర్చోవడం కాదుగా!" అన్నాడు మూడవ కొడుకు.

"నిన్ను గురించి నేను నిరాశపడ్డ మాట నిజమే. కాని బాగా ఆలోచించిన మీదట నా అభిప్రాయం మార్చుకున్నాను. నీ ఇష్టం వచ్చినట్లే చెయ్యి. మీకందరికీ స్వతంత్రంగా ఆలోచించుకోవడం నేర్పినందుకు మీ అమ్మకు థ్యాంక్స్ చెప్పాలి నేను ముందు. ఏమీ తెలియని రోజులలోనే నేను నా భవిష్యత్తు గురించి ఎంతో కలకన్నాను. కలలు కనడం ఇలలోనే సాధ్యం అవుతుందని ఇప్పుడే తెలుసుకున్నాను" అంటున్నప్పుడు పద్మనాభం కళ్లు కాస్త చెమర్చడం పంకజాక్షి గమనించకపోలేదు.

"ఎక్కడి అడవులు, ఎక్కడి సముద్రం!! అడవుల్లోంచి కొట్టుకువచ్చి ఈ సముద్రం పక్కన పడ్డాం గనుకనే మీ కలలన్నీ నిజం అయినాయి. నిజంగా మీది బంగారు కల" అంది పంకజాక్షి.

"కాదు. సముద్రమంతకల. సముద్రానికి సారం 'ఉప్పు' అనుకుంటాం మామూలుగా. కాదు ఆ సారం అంతా లక్ష్మీదేవే!" అన్నాడు పద్మనాభం, తన ఆవేశాన్ని అణుచుకోలేక.

"లక్ష్మీం క్షీరసముద్రరాజతనయాం.... ఈ శ్లోకం నీకు గుర్తుందా బాబూ. చిన్నప్పుడు మీ ముగ్గురు చేతా భట్టీయం వేయించాను" అనడిగింది పంకజాక్షి.

"వాళ్లకు తెలుగు చదవడం, రాయడం రాదు. అయినా తెలుగు పద్యాలు గడగడ అప్పచెప్పేస్తారు. సంస్కృతశ్లోకాలు, సరేసరి! నాకు చదువు రాదు, పద్యాలు శ్లోకాలు అప్పచెప్పడమూ రాదు!" అన్నాడు నిర్వేదంగా పద్మనాభం.

"ఏమీ రాదని క్షుణ్ణంగా తెలియడమే మీకు వచ్చిన విద్య. మీ చేతిలో విద్య ప్రపంచంలోని అన్ని దేశాలలోనూ రకరకాల రూపాలలో, అందరి ఇళ్లల్లోనూ ప్రతిష్ఠాత్మకంగా వెలిగిపోతోంది" అని పంకజాక్షి అనడంతో, అతనికి యింకేమీ మాట్లాడే ఆస్కారం లేకుండాపోయింది. ■

## చిల్లర బేరం

తమిళ, కన్నడభాషల్లో తయారైన చిత్రాలను తెలుగులోకి డబ్ చేసి ఆర్థికంగా దెబ్బతిన్న నిర్మాతకు మంచి తెలుగు కథను సరాసరి తెరకు ఎక్కించి పుంజుకోవాలనే ఆలోచన వచ్చింది. కొంతమంది శ్రేయోభిలాషులు విశ్వనాథ సత్యనారాయణగారి 'వేయిపడగలు' తీస్తే సూపర్‌హిట్ అవుతుందని సలహా యిచ్చారు. సరే అని నిర్మాత కవిసమ్రాట్‌ను దర్శించి విషయమంతా వివరించి పారితోషికం సంగతి ప్రస్తావించాడు. విశ్వనాథవారు "నా వేయిపడగలకు ఇరవైవేలు ఇవ్వండి" అని నిష్కర్షగా చెప్పారట. అసలే దెబ్బతిని వున్న నిర్మాత ఆ ధర వినగానే అదిరిపడి-"ఇరవైవేలు పెట్టి కొని వేయిపడగలు నేనేం చేసుకుంటాను? రెండు వేలు ఇచ్చుకుంటాను-ఓ వందపడగలు ఇప్పించండి" అన్నాట్ట సవినయంగా.

## సంకరసమాసం

సహాయనిరాకరణోద్యమంలోకి 1921లోనే ప్రవేశించిన దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారు మంచి హాస్యధోరణి గలవారు. ఆయన గోల్డ్ ఫ్లేక్ సిగరెట్లు (టిన్నుల్లో అవి బ్రిటన్ నుంచి దిగుమతి అయ్యేవి) కాల్చేవారు.

"ఏమండీ గోపాలకృష్ణయ్యగారూ, మీరు కూడా విదేశీ వస్తువులు వాడుతున్నారా?" అని ఎవరో ఆక్షేపిస్తే "వాడడం లేదు, గాంధీ మహాత్ముడు చెప్పిన ప్రకారం కాల్చేస్తున్నాను" అన్నారట ఆయన.

గోపాలకృష్ణయ్యగారు 'రామదండు' ఏర్పరచినప్పుడు ఉమర్ ఆలీషాగారు "రామదండు ఏమిటి? సంకరసమాసం" అని ఆక్షేపించారట. ఆ సంగతి తెలిసిన దుగ్గిరాల "ఇంతకీ ఉమర్ ఆలీషా ఏం సమాసం?" అనడిగారట.